క్లుప్తంగా

బాల కళాకారుడికి సత్కారం



సాయిని సత్కరిస్తున్న దృశ్యం

జి.సిగడాం: భజన పోటీలో మృదంగం వాయించడంలో ప్రథమ స్థానం సాధించిన జి.సిగడాం మండల కేంద్రానికి చెందిన పదమూడేళ్ల బాలుడు ధర్మాన సాయిని శుక్రవారం ఘనంగా సత్కరించారు. పెంట గ్రామానికి చెందిన అభయాంజనేయ యూత్ సభ్యులు యువకులు, పెద్దల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

పీఎంజేజేబీవైను సద్వినియోగం చేసుకోవాలి



వాణిశ్రీకి చెక్ అందిస్తున్న బ్యాంక్ అధికారులు

ఎచ్చెర్ల : ఎస్ఎంపురం గ్రామానికి చెందిన యడ్ల గంగులు (54) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎచ్చెర్ల బ్రాంచ్‌లో పి.ఎం.జె.జె.బి.వైలో నమోదు చేసుకున్నందున నామినీ అయిన ఆయన భార్య యడ్ల వాణిశ్రీకు రూ.2 లక్షల చెక్కును బ్యాంక్ రీజనల్ మేనేజర్ పైడి రాజా, తహశీల్దార్ బి.గోపాలరావు, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావుల చేతుల మీదుగా శుక్రవారం అందించారు. క్లెయిమ్ చేసిన మూడు రోజులకే చెక్ మంజూరైందని చెప్పారు. కార్యక్రమంలో బ్యాంక్ చీఫ్ మేనేజర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వర్శిటీ నూతన సమావేశ మందిరానికి గిడుగు పేరు

ఎచ్చెర్ల : డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ వర్శిటీలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న నూతన పరిపాలనా భవనంలో సమావేశ మందిరం(ఆడిటోరియం)కు గిడుగు వెంకటరామ్మూర్తి పేరు పెట్టనున్నట్లు వర్శిటీ వైస్ చాన్సలర్ ఆచార్య కె.ఆర్.రజనీ తెలిపారు. వ్యవహారిక భాషోద్యమ నేత గిడుగు వెంకటరామ్మూర్తి జయంతిని తెలుగు భాష దినోత్సవంగా శుక్రవారం క్యాంపస్‌లో నిర్వహించారు. గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. రెక్టార్ ఆచార్య బి.అడ్డయ్య, వర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఉదయభాస్కర్, డాక్టర్ ఎం.అనురాధ, సీహెచ్ రాజశేఖరరావు, తెలుగు విభాగం అధ్యాపకులు డాక్టర్ ఎం.బలరాంనాయుడు, డాక్టర్ యు.శాంతి, లక్ష్మణరావు, వర్శిటీ ఎస్‌వో కె.సామ్రాజ్యలక్ష్మీ పాల్గొన్నారు.

పారదర్శక ఓటరు జాబితా లక్ష్యం



మాట్లాడుతున్న ఆర్డీవో సాయి ప్రత్యూష

శ్రీకాకుళం పాతబస్టాండ్: కచ్చితమైన, పారదర్శకతతో కూడిన ఓటర్ల జాబితాను తయారు చేసేందుకు రాజకీయ పార్టీల సూచనలు, సలహాలు తీసుకుంటామని శ్రీకాకుళం ఆర్డీఓ కె.సాయిప్రత్యూష అన్నారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ ఎస్.గణపతిరావు, ఎన్నికల డీటీ జి.కె.శ్రీనివాసరావు, అర్బన్ ఏఈఆర్‌వో జానకి, వైఎస్సార్ సీపీ నేత ఆర్.శంకరరావు, టీడీపీ నేత మాదారపు వెంకటేష్, బీజేపీ నేత సీహెచ్ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాషోపాధ్యాయ పోస్టులు పునరుద్ధరించాలి



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ ప్రతినిధులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలల్లో తెలుగు భాషోపాధ్యాయుల పోస్టులను పునరుద్ధరించాలని రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను ఆయన చాంబర్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. తెలుగు మాధ్యమంలో బోధన జరిగేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిసిని వసంతరావు, కూన రంగనాయకులు, సహాధ్యక్షులు కుప్పన్నగారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పక్కాగా సామిత్వ సర్వే

ఎచ్చెర్ల : గ్రామాల్లో సర్వే సిబ్బంది చేపడుతున్న సామిత్వ సర్వేలను పక్కాగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి కె.భారతిసౌజన్య తెలిపారు. శుక్రవారం బొంతలకోడూరులో నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నివాస ఇళ్లు, ఖాళీ స్థలాలు, గ్రామ కంఠాలు, ఎక్సెంట్ కంఠాలను పకడ్బందీగా సర్వే చేసి నివేదికలను తయారుచేయాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయికిరణ్, సర్పంచ్ పంచిరెడ్డి రాంబాబు, ఎంపీటీసీ మాడుగుల జగదీష్, సర్వే అధికారులు పాల్గొన్నారు.

బోధనలో మేటి.. సీటు కోసం పోటాపోటీ!



శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ,పీజీ (లీడ్)కళాశాల

- శ్రీకాకుళం ఆర్ట్స్ కాలేజీ, మహిళా డిగ్రీ కళాశాలలపై విద్యార్థుల ఆసక్తి
- అందుబాటులో అనేక కోర్సులు వసతులు
- సద్వినియోగం చేసుకోవాలంటున్న ప్రిన్సిపాళ్లు

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లా కేంద్రంలో ప్రతిష్టాత్మక కళాశాలలుగా గుర్తింపుపొందిన రెండు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలపై విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. కూటమి ప్రభుత్వం నాలుగు నెలల తీవ్ర జాప్యం నడుమ 2025–26 కొత్త విద్యా సంవత్సరానికి ఇటీవలి నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ముందు తెలిపిన షెడ్యూల్ ప్రకారం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసేందుకు గడువు ముగిసినా ఇటీవల మళ్లీ పొడిగించారు. ఈ నేపథ్యంలో త్వరలో అడ్మిషన్ల ప్రక్రియ పూర్తికానున్న నేపథ్యంలో ప్రస్తుతం శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల, శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలపై విద్యార్థులు ఫోకస్ చేస్తున్నారు. ఎన్నో కోర్సులు, మరోన్నో వసతులు, ల్యాబ్‌లు, వివిధ సౌకర్యాలను కలిగి ఈ రెండు కాలేజీల్లో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపిస్తున్నారు.

ముఖ్య తేదీలివే..

సెప్టెంబర్ 2 వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. ప్రత్యేక కేటగిరి ధ్రువీకరణ సెప్టెంబర్ 1 నుంచి 3 వరకు, వెబ్ ఎంపికల్లో మార్పులకు సెప్టెంబర్ 3, విద్యార్థులకు సీట్ అలాట్‌మెంట్ సెప్టెంబర్ 6న ప్రకటించనున్నారు. సెప్టెంబర్ 8 నుంచి కాలేజీల్లో తరగతులు మొదలుకానున్నాయి.

జిల్లాకే తలమానిక కళాశాలగా గుర్తింపు..

శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల. 1953లో ఏర్పాటై ఎంతో విశిష్టత, గుర్తింపును సొంతం చేసుకుంది. ఎన్నో కోర్సులు, మరెన్నో రిసోర్స్‌లు కలిగిన ఈ కళాశాలకు ఆర్ట్స్ కళాశాలగా పేరొందింది. శ్రీకాకుళంలో అటు ఆర్ట్స్, ఇటు సైన్స్ కోర్సులు కలిగి మినీ యూనవర్సిటీగా ఈ కళాశాలగా విరసిల్లుతోంది. ఎన్నో దూరవిద్య కోర్సులను అందిస్తోంది. పలు పీజీ కోర్సులను కూడా అందిస్తూ వస్తోంది. 2025–26 కొత్త విద్యా సంవత్సరానికిగాను బీఏ, బీకాం, బీఎస్సీలలో డిగ్రీ అడ్మిషన్లు కల్పిస్తోంది. ఇప్పటికే వందలాది మంది విద్యార్థులు ఇప్పటికే ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకుని.. ఈ కళాశాలను తమ మొదటి ప్రాధాన్యతగా ఆప్షన్‌ను ఎంచుకున్నారు. ఈ ఏడాది కొత్తగా ఆర్గానిక్ కెమిస్ట్రీ సింగిల్ మేజర్ కోర్సును ఇక్కడ అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ కోర్సుతో ఫార్మా, కెమికల్ పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయి. విశాలమైన క్రీడామైదానం, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, స్పోర్ట్స్ గేమ్స్, కెరీర్‌గైడెన్స్, రిసోర్స్‌కేంద్రాలు, విశాలమైన గ్రంథాలయం, లీడ్ కాలేజ్‌గా గుర్తింపు వంటి సదుపాయాలు ఉన్నాయి. విద్యార్థుల చదువుతోపాటు సర్వతోముకాభివృద్ధికి, ఉపాధికి అనువుగా మరల్చుకునేందుకు పురుషుల డిగ్రీ కళాశాలను ఎంపిక చేసుకోవచ్చని అక్కడి ప్రిన్సిపాల్ డాక్టర్ కణితి శ్రీరాములు చెబుతున్నారు.

'అటానమస్'గా గుర్తింపు అందుకుని..



శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ,పీజీ కళాశాల

జిల్లాకే వన్నెతెచ్చి, తలమానికంగా గుర్తింపు పొందిన శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల 1968లో స్థాపితమైంది.బీఏ, బీకాం, బీఎస్సీ జనరల్ గ్రూపులతో మొదలైన కళాశాల పరంపర అంచెలంచెలగా దూరవిద్యతోపాటు పోస్ట్‌గ్రాడ్యుయేషన్ కోర్సులకు చేరింది. కళాశాలకు పరిసరాల్లో ఐదు ప్రభుత్వ వసతి గృహాలు కలిగిన ఈ మహిళా కళాశాల మూడు సార్లు నాక్ గుర్తింపు పొందింది. ప్రస్తుతం 'ఏ'–గ్రేడ్ (3.09పాయింట్లతో) గర్తింపు పొందింది. 2019లో స్వయంప్రతిపత్తి పొందింది. ప్రస్తుతం కళాశాలలో 16 డిగ్రీ కోర్సులు, అనేక పీజీ కోర్సులు ఉన్నాయి. ఎన్ఎస్ఎస్, స్పోర్ట్స్ గేమ్స్, కెరీర్ గైడెన్స్‌సెల్, విశాలమైన గ్రంథాలయం, హాస్టల్ వసతి వంటి సదుపాయాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ కళాశాలకు కూడా భారీగానే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని వెబ్ ఆప్షన్‌లో ఈ కళాశాలను ఎంచుకుని.. మహిళా విద్యార్థినులు తమ బంగారు భవితకు బాటలు వేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కింతలి సూర్యచంద్రరావు సూచిస్తున్నారు.

బాల్యా వివాహాలు నేరం



మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హరిబాబు

ఎచ్చెర్ల: బాల్య వివాహాలు బాలికల భవిష్యత్తును నాశనం చేస్తాయని, చిన్న వయసులో పెళ్లిళ్లు చట్టరీత్యా నేరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హరిబాబు హెచ్చరించారు. పొన్నాడలో శుక్రవారం బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్య వివాహాలకు దూరంగా ఉంటామని గ్రామస్తులతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో ఎస్సై వి.సందీప్‌కుమార్, అడ్వకేట్ టి.ఇందిరాప్రసాద్, అధ్యక్షురాలు ఎన్.యమున, ఎంపీడీఓ ఎస్.హరిహరరావు, తహశీల్దార్ బి.గోపాలరావు, పంచాయతీ కార్యదర్శి కె.వేణుగోపాల్, మెడికల్ అధికారి రామదాస్, సమగ్ర శిక్ష అభియాన్ కో–ఆర్డినేటర్ కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల కొరత ప్రభుత్వ వైఫల్యమే

- కలెక్టర్ గ్రీవెన్స్‌కు రైతులంతా తరలిరావాలి
- ఎంపీపీ గొండు రఘురామ్ పిలుపు



మాట్లాడుతున్న ఎంపీపీ గొండు రఘురాం, వైఎస్సార్ సీపీ నాయకులు

గార: సకాలంలో వరి పంటకు ఎరువులు అందించలేకపోవడమం కూటమి ప్రభుత్వ వైఫల్యమేనని గార ఎంపీపీ గొండు రఘురామ్ అన్నారు. శుక్రవారం శ్రీకూర్మం కూడలిలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పీస గోపి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువులు అందక రైతులు నష్టాల్లో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. పూర్తిస్థాయిలో ఎరువులు ఉన్నాయని కలెక్టర్ చెబుతున్నారని, అలాంటప్పుడు రైతులకు ఎందుకు ఇవ్వలేకపోయారని ప్రశ్నించారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ రాలేదన్నారు. మన జిల్లాకు చెందిన ఎమ్మెల్యే వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నా ప్రయోజనం లేదన్నారు. బఫర్ స్టాకు ఉందని మంత్రి చెబుతున్నారని, రైతులు ఎందుకు క్యూలైన్‌లో ఉంటారని ప్రశ్నించారు. కూటమి నాయకుల ఆధ్వర్యంలో పంపిణీ జరగడం, పక్కదోవ పట్టడం వల్లే రైతులకు అందడం లేదని ఆరోపించారు. ప్రైవేటు దుకాణాల వద్దకు వెళ్తే అదనంగా రూ.700 గుళికలు అంటగడుతున్నారని చెప్పారు. రైతుల తరపున పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, సోమవారం జిల్లా కేంద్రంలో జరిగే గ్రీవెన్స్‌కు గ్రామాల వారీగా అర్జీలు ఇద్దామని, రైతులందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షుడు ముంజేటి కృష్ణమూర్తి, వ్యవసాయ విభాగ అధ్యక్షుడు పీస శ్రీహరిరావు, కొయ్యాన నాగభూషణం, తమ్మిన అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

13 మద్యం బాటిళ్లు పట్టివేత

రణస్థలం: లావేరు మండల కేంద్రంలోని ముప్పాన వీధిలో కొండక ప్రసాద్ కిరణా షాపులో ఉన్న 13 మద్యం బాటిళ్లను పోలీసులు పట్టుకున్నారు. కార్డన్ సెర్చ్ తనిఖీలో భాగంగా శుక్రవారం ఉదయం వీటిని పట్టుకున్నారు. ఎస్సై జి.లక్ష్మణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్



శ్రీకాకుళం న్యూకాలనీ: పీఎన్‌కాలనీలోని న్యూసెంట్రల్ స్కూల్‌లో గిడుగు, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు నివాళ్లర్పిస్తున్న ప్రిన్సిపాల్, డైరెక్టర్లు



ఎచ్చెర్ల: అంబేడ్కర్ యూనివర్సిటీలో ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న వీసీ, వర్శిటీ సిబ్బంది

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని వక్తలు పేర్కొన్నారు. మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి పురస్కరించుకుని శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల్లో పలుచోట్ల జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వ్యాయామ అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. క్రీడాకారులకు పతకాలు ప్రదానం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళంలో ఎన్‌వైకే, డీఎస్ఏ, సెట్‌శ్రీ ఆధ్వర్యంలో క్రీడా దినోత్సవ ర్యాలీ



శ్రీకాకుళం న్యూకాలనీ: క్రీడాకారులను అభినందిస్తున్న శ్రీకాకుళం ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీరాములు, పీడీ, అధ్యాపకులు



ఎచ్చెర్ల : చిలకపాలెంలోని శివానీ కాలేజీలో ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సిబ్బంది

ప్రజలపక్షాన పోరాడాలి



మాజీ మంత్రి ధర్మానతో పొన్నాడ రుషి తదితరులు

శ్రీకాకుళం రూరల్: మాజీమంత్రి ధర్మాన ప్రసాదరావును పెదపాడులోని ఆయన క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ విభాగం జనరల్ సెక్రటరీగా నియమితులైన పొన్నాడ రుషి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాలు మేరకు ఇచ్చిన పదవితో ప్రజల పక్షాన పోరాడాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కల్లేపల్లి రామ్‌గోపాల్, యజ్జల గురుమూర్తి, మంజేటి కృష్ణమూర్తి, జవాది శ్రీనువాసరావు, బడుగుల శ్రీను, బల్లిలి శ్యామ్, లక్ష్మణరావు, ఆదినారాయణ, సూరిబాబు పాల్గొన్నారు.

700 ఎకరాల్లో పంట నష్టం



రాగోలులో పంట నష్టం పరిశీలిస్తున్న అధికారులు

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలో సుమారు 700 ఎకరాల్లో వరిపంటకు తీవ్ర నష్టం వాటిల్లిందని మండల వ్యవసాయాధికారి నవీన్ తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు రాగోలు, కిష్టప్పపేట తదితర ప్రాంతాల్లో పంట మునిగిపోయిందన్నారు. శుక్రవారం ఆయా ప్రాంతాల్లో పర్యటించి పంటనష్టంపై ఉన్నతాధికారులకు నివేదిక అందించామన్నారు.

రాష్ట్ర సాఫ్ట్‌బాల్ పోటీలకు జిల్లా జట్టు పయనం



జట్టు సభ్యులతో సాఫ్ట్‌బాల్ సంఘ నాయకులు, పీడీలు

శ్రీకాకుళం న్యూకాలనీ: రాష్ట్రస్థాయి సీనియర్స్ మహిళల సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్–2025 పోటీల్లో పాల్గొనే శ్రీకాకుళం జిల్లా జట్టు శుక్రవారం ఇక్కడి నుంచి పయనమైంది. గుంటూరు జిల్లా సత్తెనపల్లె వేదికగా ఈ నెల 30, 31 తేదీల్లో జరగనున్నాయి. వీరికి ఎస్ఎస్ఆర్ ట్రస్ట్ అధినేత సూర శ్రీను క్రీడా దుస్తులను వితరణ చేశారు. జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు కూన రవికుమార్, ప్రధాన కార్యదర్శి సూర శ్రీనివాసరావు, కార్యనిర్వాహక కార్యదర్శి మొజ్జాడ వెంకటరమణ, ఉపాధ్యాక్షులు మెట్ట తిరుపతిరావు, మల్లేష్, తదితరులు వీడ్కోలు పలికారు.

శతక సాహిత్యం గొప్పది

శ్రీకాకుళం కల్చరల్: శతక సాహిత్యం ఎంతో గొప్పదని, కవులు తమ రచనలను శతక రచనలతోనే ప్రారంభించే వారని వక్త పిలకా శాంతమ్మ అన్నారు. నగరంలోని ఉపనిషన్మందిరంలో సాహిత్య గణపతి ఉత్సవాలలో భాగంగా 'శతక రచనా వైశిష్ట్యం'పై శుక్రవారం ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో పిల్లలకు సుమతీ శతకం, వేమన శతకం బోధిస్తే మంచి నడవడిక అలవడుతుందన్నారు. కార్యక్రమంలో మందిర నిర్వాహకులు పాల్గొన్నారు.



జి.సిగడాం: మోడల్ స్కూల్లో తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా విద్యార్థుల వస్త్రధారణ

తెలుగు భాషకు జేజేలు

తెలుగు భాషా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల వ్యాప్తంగా విద్యాసంస్థలు, కార్యాలయాల్లో తెలుగు భాషోద్యమ పితామహుడిగా కీర్తిగడించిన గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి నివాళ్లర్పించారు. అమ్మలాంటి మధురమైన మాతృభాష గొప్పతనాన్ని వక్తలు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.

– సాక్షి నెట్‌వర్క్



శ్రీకాకుళం న్యూకాలనీ: మహిళా డిగ్రీ కళాశాలలో గిడుగు చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు



శ్రీకాకుళం కల్చరల్ : జాయికిడ్స్ స్కూల్లో తెలుగు భాషా దినోత్సవం



శ్రీకాకుళం కల్చరల్ : గిడుగుకు జేజేలు పలుకుతున్న తెరవే సభ్యులు



శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఉన్న గిడుగు విగ్రహానికి నివాళ్లర్పిస్తున్న ప్రిన్సిపాల్, గిడుగు కుటుంబ వారసులు, అధ్యాపకులు,



శ్రీకాకుళం న్యూకాలనీ:కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కాలేజీలో డాక్టర్ బీఆర్ఏయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉదయ్‌కిరణ్‌కు సత్కారం



శ్రీకాకుళం అర్బన్: గిడుగు రామ్మూర్తి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న స్టార్ వాకర్స్‌క్లబ్ ప్రతినిధులు



శ్రీకాకుళం అర్బన్: గాంధీ మందిరంలో గిడుగు రామ్మూర్తి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



శ్రీకాకుళం కల్చరల్ : ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో..



ఎచ్చెర్ల: ట్రిపుల్ ఐటీలో గిడుగు రామ్మూర్తి, ధాన్యచంద్, తెలుగుతల్లికి నివాళులు అర్పిస్తున్న అధికారులు, సిబ్బంది



శ్రీకాకుళం కల్చరల్ : సాహితీ స్రవంతి, సన్‌డిగ్రీ కళాశాల సంయుక్త నిర్వహణలో తెలుగు భాషా జయంతి



శ్రీకాకుళం రూరల్:ఇప్పిలి ప్రాథమిక పాఠశాలలో పద్యాల పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం

భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు



ఎచ్చెర్ల మండలంలోని కుంచాలకుర్మయ్యపేటలో సాయిభారత్ నగర్‌లో గణేష్ మండపం వద్ద శుక్రవారం కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

–ఎచ్చెర్ల

ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ పర్యటన



క్యాడెట్లను అభినందిస్తున్న లెఫ్టినెంట్ కల్నల్ శశాంత్ కుష్వా

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలను శుక్రవారం 14వ ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్, లెఫ్టినెంట్ కల్నల్ శశాంక్ కుష్వా సందర్శించారు. ఎన్‌సీసీ క్యాడెట్ల ఎంపిక, శిక్షణ, పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీరాములుతో మాట్లాడారు. క్యాడెట్ల పెరేడ్‌లో గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకలకు ఎంపికై న విద్యార్థులను అభినందించారు. క్యాడెట్ల సమస్యలను, యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ అధికారి డాక్టర్ కెప్టెన్ వై.పోలినాయుడు, ఎన్‌సీసీ ఉమెన్ కేర్ టేకర్ ఎన్.పావని, సుబేదార్ మేజర్ బగీచా, కెప్టెన్ వంగా మహేష్, కంపెనీ హవల్దార్ మేజర్ రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

రక్షణ కల్పించండి

శ్రీకాకుళం క్రైమ్ : ఇటీవలే వివాహం చేసుకున్న ఓ ప్రేమజంట తమకు రక్షణ కల్పించాలని శ్రీకాకుళం ఒకటో పట్టణ పోలీసులను ఆశ్రయించారు. సింగుపురం గ్రామానికి చెందిన కొత్తపల్లి రాజ్, గార మండల కేంద్రానికి చెందిన హేమలత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. శుక్రవారం మురపాక వేంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద వివాహం చేసుకున్నారు. వీరి ప్రేమను వ్యతిరేకిస్తున్న యువతి తరఫు వారు రాజ్‌పై అప్పట్లో ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శుక్రవారం తాము పెళ్లి చేసుకోవడంతో మళ్లీ బెదిరింపులకు దిగుతున్నారని రాజ్, హేమలత ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఎస్ఐ ఎం.హరికృష్ణ మాట్లాడుతూ విషయం గార పరిధిలో ఉందని, అక్కడి పోలీసులను సంప్రదించాలని చెప్పామన్నారు.

అప్పు తీర్చలేదని వ్యక్తిపై దాడి

శ్రీకాకుళం క్రైమ్ : అప్పు తీర్చకుండా తిరుగుతున్నాడని ఓ వ్యక్తిపై దాడికి పాల్పడిన మైలపల్లి లోకేష్, మరికొందరిపై రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. నగరంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో ఉంటున్న సురేష్ కొంతకాలం కిందట బాకెర్‌సాహెబ్‌పేటకు చెందిన లోకేష్ వద్ద రూ. 80 వేలు అప్పు తీసుకున్నాడు. అప్పు తీర్చమని లోకేష్ ఒత్తిడి చేయడంతో సురేష్ తప్పించుకు తిరుగుతుండేవాడు. ఈ క్రమంలో ఈ నెల 24న అర్ధరాత్రి సురేష్ బైక్‌ను లోకేష్ మరికొందరు సాయంతో అడ్డగించి దాడి చేయించాడు. ఈ మేరకు బాధితుడు పోలీసులను ఆశ్రయించడంతో శుక్రవారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఎస్‌పీసీఎస్ విధానంలో చేపల పెంపకం

జి.సిగడాం: అర్హులైన రైతులకు చేపల పెంపకంపై ప్రత్యేక అవగాహన కల్పించి ఆదాయ మార్గాలను పెంచేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. శుక్రవారం నిద్దాం గ్రామంలో పైల బాబ్జీనాయుడు, రామకృష్ణంనాయుడు నిర్మించిన సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టమ్(ఎస్‌పీసీఎస్)ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 10 సెంట్లలో ఎస్‌పీసీఎస్ విధానంలో చేపల పెంపకం చేపడితే నెలకు రూ.30 వేలు వరకు ఆదాయం వస్తుందన్నారు. కార్యక్రమంలో ఎచ్చెర్ల చేపల పెంపకం అభివృద్ధి అధికారి కె.రవికుమార్, ఏపీఎం రెడ్డి రామకృష్ణంనాయుడు, సచివాలయ సిబ్బంది లోలుగు లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి కోరుకొండ వెంకటేష్ పాల్గొన్నారు.

యూరియా ఇవ్వండి మహాప్రభో..

వరిసాగు చేసి రెండు నెలలైనా ఇంత వరకు యూరియా అందలేదని నిద్దాం రైతులు కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. దీనిపై ఆయన స్పందిస్తూ యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు కూడా వరిలో యూరియా తక్కువగా వాడాలన్నారు.